క్లుప్తంగా

ఎమ్మెల్సీ రాఘురాంకు సర్రాజు పరామర్శ


స్వర్ణకుమారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సర్రాజు

ఉండి: ఎమ్మెల్సీ తలశిల రఘురాంను రాష్ట్ర క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే పాతపాటి సర్రాజు పరామర్శించారు. ఇటీవల ఆయన భార్య స్వర్ణకుమారి మరణించడంతో గురువారం ఆయన స్వగృహానికి చేరుకున్న సర్రాజు ఆయనతో కొద్దిసేపు మాట్లాడి ధైర్యం చెప్పారు. అనంస్వర్ణకుమారి చిత్రపటానికి పూలమాల వేసి కొంతసేపు మౌనం పాటించి నివాళులర్పించారు.

కోటిపల్లి బాబుకు సత్కారం


కోటిపల్లి బాబును సత్కరిస్తున్న వాసర్ల ముత్యాలరావు

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన కోటిపల్లి బాలదుర్గ నాగమల్లేశ్వరరావు (బాబు)ను వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వాసర్ల ముత్యాలరావు కలిసి బాబును సత్కరించారు. ఈ సందర్భంగా ముత్యాలరావు మాట్లాడుతూ ఎంతో ప్రతిష్ఠ కలిగిన భీమవరం మార్కెట్ యార్డుకు వన్నె తెచ్చే విధంగా అన్ని వర్గాల నాయకులతో కమిటీ నియమించారన్నారు. కొత్త కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం సందర్భంగా చైర్మన్ కోటిపల్లి బాబుకు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్లకు శుభాభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా కమిటీని నియమించినందుకు ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కు వాసర్ల ముత్యాలరావు ధన్యవాదాలు తెలిపారు. ఆయన వెంట నాగరాజు శ్రీనివాసరాజు ఉన్నారు.

విపత్తుల నిర్వహణపై అవగాహన

సాక్షి, భీమవరం: విద్యార్థులు విపత్తుల సమయంలో అవగాహనతో ఎలాంటి పరిణామాలైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని భీమవరం డీఎన్నార్ కళాశాల కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణరాజు(బాబు) అన్నారు. గురువారం కళాశాలలో ఎన్‌డీఆర్ఎఫ్, జిల్లా అగ్నిమాపకశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎన్‌డీఆర్‌ఎఫ్ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ వివిధ మోడల్స్ ప్రదర్శించగా, జిల్లా అగ్నిమాపకాధికారి శ్రీనివాసరావు అగ్ని ప్రమాదాల నివారణ, నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో తహశీల్దార్ వై. రవికుమార్, ప్రిన్సిపాల్ బీఎస్ శాంతకుమారి, ఎన్‌సీసీ ఆఫీసర్ ఎ.వీరయ్య, ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు కె.సోమయ్య, వి.అనిల్ దేవ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

సాక్షి, భీమవరం: కేంద్ర బడ్జెట్ రైతాంగానికి వ్యతిరేకంగా ఉందని దానికి నిరసనగా భీమవరంలోని బిఎస్ఎన్ఎల్, హెడ్ పోస్టాఫీస్ వద్ద గురువారం అఖిలపక్ష రైతు సంఘాలు, ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బ్లాక్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ బడ్జెట్లో వ్యవసాయ రంగానికి నిధులు తగ్గిస్తే రైతుల ఆదాయం ఏ విధంగా పెరుగుతుందని ప్రశ్నించారు. కార్యక్రమంలో ఆకుల హరే రామ్, లంక కృష్ణమూర్తి, జక్కంచెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి చిత్తశుద్ధితో అమలు

ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): సంక్షేమం, అభివృద్ధి రెండింటిని చిత్తశుద్ధితో అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి దక్కిందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం మార్కెట్ యార్డ్ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ మాట ఇస్తే మడపతిప్పని నాయకుడిగా నిరూపించుకుంటున్నారన్నారు. ఒక పక్క ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే మరో పక్క పార్టీ కోసం కష్టపడిన నాయకులకు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవుల దగ్గర నుంచి ఉన్నత స్థాయి పదవుల వరకూ సముచిత స్థానం కల్పిస్తున్నారన్నారు. భీమవరం మార్కెట్ యార్డుకు సంబంధించి అంతకు ముందు బీసీ సామాజిక వర్గానికి చెందిన తిరుమాని ఏడుకొండలు చైర్మన్‌గా నియమించారని, ప్రస్తుతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన కోటిపల్లి బాబుకు చైర్మన్ అవకాశం కల్పించామన్నారు. పాలకవర్గంలో అన్ని సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇస్తూ పదవులను ఇచ్చామన్నారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఏఎంసీ పాలకవర్గం రైతులకు ఎనలేని సేవలు అందించి పేరు తీసుకురావాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఈ రాష్ట్రంలోని పేదలకు పేదరికాన్ని పారద్రోలాలని నవరత్నాల పేరిట సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పేదవాడికి విద్య, వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తుంటే ఓర్పు కోలేని చంద్రబాబు నాయుడు, పవన్ కల్యాణ్ ప్రజలకు మేలు చేసే ఈ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని మండిపడ్డారు. ఏఎంసీ చైర్మన్‌గా కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు (బాబు), వైస్ చైర్మన్‌గా చిలకలపాటి సునీత, డైరక్టర్లు ముద్దుల జగదాంబ, మాతల కాశీ విశ్వేశ్వరరావు, కలిదిండి మురళీ కృష్ణంరాజు, కడలి ధర్మారావు, కట్రెడ్డి వెంకటేశ్వరరావు, గాదిరాజు సత్య శివపార్వతీ దేవి, బొమ్మిడి బాబూ రాజేంద్ర ప్రసాద్, శాలా అశోక్ కుమార్, కండిబోయిన శ్రీలక్ష్మి, పులవర్తి ఆనంద సత్యనాగమణి, మహ్మద్ అఫ్జల్ పాషా, పాలమూరి బిల్ రాజు, పాదూరి వెంకటలక్ష్మి, భూసారపు లక్ష్మీ ప్రసన్న ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, వైఎస్సార్ సీపీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మేడిది జాన్సన్, డీసీఎంఎస్ చైర్మన్ వేండ్ర వెంకటస్వామి, ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న, డాక్టర్ వేగిరాజు రామకృష్ణంరాజు, గోకరాజు రామం, ఎంపీపీ పేరిచర్ల విజయనర్సింహరాజు, జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నర్సింహరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పార్టీ నాయకులు గూడూరి ఉమాబాల, కామన నాగేశ్వరరావు, గూడూరి ఓంకారం, మానుకొండ ప్రదీప్, పోలిశెట్టి దాసు, పాలవెల్లి మంగ, కానుబోయిన వెంకటమణ, గొలగాని సత్యనారాయణ, నల్లం రాంబాబు, మద్దుల కరుణకుమార్, తిరుమాని ధనుంజయ, చినమిల్లి వెంకట్రాయుడు తదితరులు పాల్గొన్నారు.


ఏఎంసీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం చేస్తున్న దృశ్యం, చిత్రంలో ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్

మత్స్యపురి నుంచి భీమవరం ర్యాలీ

వీరవాసరం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలకు, పార్టీ వెన్నంటే వారికి పెద్ద పీట వేస్తారని వైసీపీ మండల కన్వీనర్ గూడూరి ఓంకారం తెలిపారు. భీమవరం మార్కెట్ యార్డు కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా గురువారం వీరవాసరం మండలంలో పెద్ద ఎత్తున మోటార్ బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ నియోజకవర్గంలోని నాయకులు, కార్యకర్తలకు సముచిత గౌరవాన్ని అందిస్తున్నారన్నారు. వీరవాసరం మండలం నుంచి మొట్టమొదటిగా మార్కెట్ యార్డు చైర్మన్‌గా కోటిపల్లి బాల దుర్గ నాగమల్లేశ్వరరావును ఎంపిక చేయడం మండల వైసీపీ నాయకులను గౌరవించినట్లేనని తెలిపారు. ముందుగా డైరక్టర్లుగా ఎంపికైన చిలకపాటి సునీత, కడలి ధర్మారావు, పాలమూరి బులిరాజు, మతల కాశిలతోపాటు మత్స్యపురి నుంచి భీమవరం ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు గొలగాని సత్యనారాయణ, నూకల కనకారావు, గెడ్డం భాస్కరరావు, నాగరాజు శ్రీనివాసరాజు, భోగిరెడ్డి శ్రీనివాస్, చికిలే మంగతాయారు, మానుకొండ ప్రదీప్‌కుమార్ పాల్గొన్నారు.


మత్స్యపురి నుంచి ర్యాలీగా వెళుతున్న దృశ్యం

నేటి మండల పరిషత్ సమావేశం రద్దు

ఉండి: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని శుక్రవారం జరగాల్సి ఉందని, దాన్ని రద్దు చేసినట్టు ఎంపీడీఓ ఏవీ అప్పారావు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని అనుసరించి సమావేశం రద్దు చేస్తున్నామని ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, మండలంలోని అన్ని శాఖల అధికారులు గమనించాలని కోరారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

ఆకివీడు: మండలంలోని అజ్జమూరు గ్రామానికి చెందిన నీలాది నిర్మల తన భర్త జయపాల్ వేధిస్తున్నాడని, చంపేస్తానని బెదిరిస్తున్నాడని గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై కే.రాజారెడ్డి చెప్పారు. వీరికి 13 సంవత్సరాల క్రితం వివాహమైందని, కొంతకాలం బాగానే చూసుకున్న జయపాల్ అనుమానంతో వేధిస్తున్నాడని ఆమె ఫిర్యాదులో పేర్కొన్నారని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ తీగల చోరీ

పాలకోడేరు: ట్రాన్స్‌ఫార్మరలో ఉపయోగించే విద్యుత్ తీగలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించకపోయారని ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన సంఘటన ఇది. మోగల్లు జగనన్న కాలనీలో ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ లో తీగలు ఈ నెల 6 ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు అపహరించకునిపోయారు . దీనిపై ఎలక్ట్రికల్ ఏఈ ఆర్‌వీ అప్పారావు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వీటి విలువ రూ.20,000 ఉంటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ ధనుంజయ్ తెలిపారు.

విస్సాకోడేరులో వర్మీ కంపోస్టు యూనిట్ ప్రారంభం

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

పాలకోడేరు: చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని విస్సాకోడేరులో ఏర్పాటు చేయడంపై డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు హర్షం వ్యక్తం చేశారు. దీన్ని ఆయన గురువారం ఆయన ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ఇక్కడ సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేశారన్నారు. తడి, పొడి చెత్తను సేకరించి, ఇక్కడ వేరు చేసి ఎరువును తయారు చేస్తారని, అది రైతులకు కూడా ప్రయోజన కరమని అన్నారు. అలాగే ప్లాస్టిక్‌ను వేరు చేసి విక్రయించడం వల్ల ఆదాయం కూడా వస్తుందన్నారు. ఇలాంటి యూనిట్ల వల్ల గ్రామాలు బాగుపడతాయని, దోమల నుంచి రక్షణ కలుగుతుందని, ఆరోగ్య వంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దుకోవచ్చన్నారు. జెడ్పీ సీఈఓ రవికుమార్ మాట్లాడుతూ విస్సాకోడేరు గ్రామంలో సర్పంచ్ బొల్లా శ్రీనివాస్ సహకారంతో ఈ యూనిట్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా విస్సాకోడేరు గ్రామాన్ని ఈ విధంగా తీర్చిదిద్దినందుకు సర్పంచ్‌కు పురస్కారం అందజేయనున్నామని తెలిపారు. యూనిట్ కేంద్రం ప్రారంభించిన సందర్భంగా పెంటపాడు, కాళ్ల మండల అధికారులు వచ్చి గ్రామంలో పర్యటించి చెత్త నుంచి సంపదపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, బీజేపీ నాయకుడు పురిఘళ్ల రఘురాం, డీపీఆర్‌సీ కోఆర్డినేటర్ శిరీష, చెత్త సంపద కేంద్రాల కోఆర్డినేటర్ ఎడ్వర్డ్, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, ఉపసర్పంచ్ నాగరాజు, పెన్మెత్స శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, డీ ఆర్ స్వర్ణలత, వైస్ ఎంపీపీ శోడదాసి నరేష్, ఆదాడ లక్ష్మీ తులసి తదితరులు పాల్గొన్నారు.


వర్మీ కంపోస్టు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

బాల్య వివాహాల అరికట్టడం పై అవగాహన

కాళ్ల: బాల్య వివాహాల చేయడం వల్ల పిల్లల భవిష్యత్తు పాడైపోతుందని, పోషకాహార లోపానికి గురవుతారని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.సూర్య కుమారి తెలిపారు. ఆకివీడు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో కాళ్ల మండలం కోమటిగుంట గ్రామంలో బాల్యవివాహాల అరికట్టడంపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆమె మాట్లాడుతూ చిన్న వయసులో వివాహాలు చేయడం వల్ల శిశు మరణాలు ఎక్కువగా జరుగుతాయని సూచనలు చేశారు. బాల్య వివాహాల చట్టం 2006 ను అతిక్రమిస్తే రహస్యంగా పెళ్లి చేయాలని చూసినా వధువు వరుడు ల కుటుంబ సభ్యులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. అంతేకాకుండా పోక్సో చట్టం కింద కేసులు నమోదు చేస్తామన్నారు. సమావేశంలో గ్రామ సర్పంచ్ బోనం భాగ్యశ్రీ శివకుమార్, సూపర్వైజర్ లలితమణి, పంచాయతీ కార్యదర్శి వెంకటరమణవాసు, ఏఎన్ఎం కృష్ణకుమారి పాల్గొన్నారు.


కోమటి గుంటలో మాట్లాడుతూన్న ఐసీడీఎస్ అధికారులు

రిటైర్డ్ జడ్జికు సత్కారం

ఉండి: భీమవరం సివిల్ కోర్టు సబ్‌జడ్జిగా బాధ్యతలు నిర్వర్తించి పదవీ విరమణ చేసిన నాటి నుంచి గ్రామాభివృద్ధిలో ప్రధాన భూమిక పోషిస్తున్న పెరికెల గంగయ్యకు గ్రామ ప్రజలంతా రుణపడి ఉంటారని సర్పంచ్ కొండవేటి సాంబశివరావు అన్నారు. గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలతో పాటు ఇటీవలే గ్రామంలోని రోడ్డు నిర్మాణానికి సాయం చేసిన గంగయ్యను గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సర్పంచ్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు చిగురుపాటి కృష్టాఫర్, కార్యదర్శి కె.గోపాలకృష్ణ, వీఆర్వో ఎస్.చిన్నారావు పాల్గొన్నారు.

సీఎస్ఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ

సాక్షి, భీమవరం: ఆదికవి నన్నయ యూనివర్సిటీ అంతర్ కళాశాలల నెట్ బాల్ పోటీలలో భీమవరం డాక్టర్ సిఎస్ఎన్ డిగ్రీ కళాశాల పురుషుల జట్టు కాంస్య పతకం సాధించిందని కళాశాల ప్రిన్సిపల్ సకుమళ్ళ సత్యనారాయణ గురువారం విలేకరులకు చెప్పారు. జట్టు విజయం సాధించడంలో విద్యార్థులు బి.లీలా మురళీకృష్ణ, వి.దీవెన రాజు, డి.చంద్రశేఖర్, పి.యువ శ్రీనివాస్, ఆర్.అనిల్, కె.రఘువీరా కీలక పాత్ర పోషించారని తెలిపారు. అలాగే బెంగళూరు లా యూనివర్సిటీలో ఈ నెల 14 నుంచి నాలుగు రోజులు నిర్వహించే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్‌బాల్ పోటీలలో ఆదికవి నన్నయ యూనివర్సిటీ జట్టుకు బి.లీలా మురళీకృష్ణ, వి.దీవెన రాజు ఎంపికయ్యారని, మహిళల విభాగంలో టి. జ్యోతి శ్రీ నాగ దుర్గా భవాని, లంకా శిరీష ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు హరియాణ సెంట్రల్ యూనివర్సిటీలో నిర్వహించే ఆలిండియా ఇంటర్ యూనివర్సిటీ నెట్ బాల్ పోటీల్లో పాల్గొంటారని సత్యనారాయణ చెప్పారు. ఈసందర్భంగా విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ చీడే సత్యనారాయణ, అధ్యక్షుడు ముత్యాల వెంకటేశ్వరరావు,వడుపు గోపి, ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కోచ్ దావద్ తదితరులు అభినందించారు.


అంతర్ కళాశాలల నెట్ బాల్ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న దృశ్యం

దూడల ప్రదర్శన

పాలకోడేరు: పశుసంవర్ధక శాఖ – పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పాలకోడేరు మండలం గొరగనమూడి గ్రామంలో గురువారం దూడల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా పశుసంవర్ధక శాఖాధికారి డాక్టర్ మురళీ కృష్ణ మాట్లాడుతూ పెయ్యి దూడల ఉత్పత్తి పథకాన్ని రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. నిట్టల నివారణ మందులు, లివర్ టానిక్‌కు అందజేశారు. సుమారు 30 మంది పాడి రైతులు పాల్గొని దూడలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు), సర్పంచ్ గొట్టుముక్కల వెంకట శివరామరాజు, ఉపసర్పంచ్ ఆంజనేయులు, పాపారావు, కటిక శ్రీదేవి, పశువైద్యాధికారులు జవహర్ హుస్సేన్, జేసురత్నం, మల్లేశ్వరరావు, మౌర్య సత్యేంద్ర, హేమ, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్

వీరవాసరం: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవల కోసం ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్ నిర్వహిస్తున్నామని వీరవాసరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మణిత్యాగి తెలియజేశారు. స్థానిక సచివాలయం 3 పరిధిలో(వెళ్ళమ్మ చెర్వు) వద్ద గురువారం ఫ్యామిలీ ఫిజీషియన్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులను పరీక్షించి మందులు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చికిలే మంగతాయారు, హెల్త్ అసిస్టెంట్ యాళ్ల మోహన్, ఏఎన్ఎం శ్రీదేవి, ఎంఎల్‌హెచ్‌పీ సుమతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌కేఆర్ కళాశాలలో రక్తదాన శిబిరం

సాక్షి, భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపకుడు సాగి రామకృష్ణంరాజు 40వ వర్ధంతిని గురువారం కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలోని రామకృష్ణంరాజు విగ్రహానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం జగపతిరాజు, కళాశాల పాలకవర్గ ఉపాధ్యక్షుడు సాగి విఠల్‌రంగరాజు పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేవీ మురళీకృష్ణంరాజు, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఆర్ కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించే వారిపై చర్యలు తీసుకోవాలి

సాక్షి, భీమవరం: సెలవు రోజుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలలు, కళాశాలలపై చర్యలు తీసుకోవాలి అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) భీమవరం శాఖ డిమాండ్‌చేసింది. గురువారం ఏబీవీపీ నగర కార్యదర్శి కె.దిన్నూ, ఎ.మణికంఠ, శివగణేష్ తదితరులు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.వెంకట రమణకు వినతిపత్రం అందజేశారు. ప్రైవేటు విద్యా సంస్థలు తమ పేరు, ప్రతిష్ఠల కోసం సెలవురోజులు, ఎక్కువ సమయం తరగతులు నిర్వహించి విద్యార్థులను మానసిక ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గర్భిణులకు పరీక్షలు

పాలకోడేరు: స్థానిక పీహెచ్‌సీలో ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ ద్వారా ప్రతి నెలా 9న గర్భిణీలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు డాక్టర్ సీహెచ్‌వీ రంగమనాయుడు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం కూడా ఆస్పత్రి వద్ద గర్భిణులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ స్వర్ణ నిరంజని, సీహెచ్‌ఓ ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.